## విజయదశమి అందరికీ విజయాలు చేకూర్చాలి

రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా



గోదావరిఖని,అక్టోబర్02(తెలంగాణనేత్రం):

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల్ జోన్‌ల ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి విజయదశమి పండుగ అన్ని రంగాల్లో విజయాలు చేకూర్చాలని, కమిషనరేట్ మరింత అగ్రభాగంలో నిలవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆయుధపూజ, వాహనపూజలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా దుర్గాదేవికి పూజలు చేసి, "దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధం శక్తి ప్రదాయకంగా మారి ప్రజల రక్షణలో విజయాలను సాధించాలి" అని కోరుకున్నారు. సీపీ మాట్లాడుతూ.."విజయదశమి అంటే చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతం. సమాజంలో చెడును పారద్రోలడానికి పోలీస్ విభాగం ఎల్లప్పుడూ కృషి చేస్తుంది. ప్రతి అధికారి ప్రజా రక్షణలో ముందుండి, పోలీస్ శాఖ గౌరవాన్ని మరింత ఎత్తుకు తీసుకెళ్లేలా కృషి చేయాలి" అన్నారు. అనంతరం వాహనాల పూజ నిర్వహించి అందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ , పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, అదనపు డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు భీమేష్, రాజేంద్రప్రసాద్, ఆర్‌ఐలు దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, వామనమూర్తి, సంపత్, సీసీ హరీష్, ఎస్‌ఐలు, ఆర్‌ఎస్‌ఐలు, డ్రైవర్లు, స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శం

- అదనపు కలెక్టర్ డి.వేణు

గాంధీ ఆదర్శాలను భావితరాలకు అందించాలి

గాంధీ జయంతి వేడుకలలో పాల్గొన్న అదనపు కలెక్టర్



పెద్దపల్లి,అక్టోబర్-02:(తెలంగాణనేత్రం):మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శమని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.

గురువారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని జ్యోతి ప్రజ్వలన చేసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,నేటిసమాజంలో మనందరం తొందరగా ఫలితాలు రావాలని ఆశిస్తున్నామని , గాంధీ జీవితంలో ఎప్పుడు షార్ట్ కట్స్ వెతుక్కోలేదని, న్యాయబద్ధంగా ఓపికతో పోరాడుతూ అనేక విజయాలు సాధించారని అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా జరిగిన క్విట్ ఇండియా, విదేశీ వస్త్రాల బహిష్కరణ మొదలగు ఉద్యమాలు ఒక్కరోజులో వచ్చినవి కావని, గాంధీ మహనీయులు ప్రతి రోజూ నమ్మిన సిద్ధాంతం ప్రకారం నిరంతరాయంగా చేసిన కృషి ఫలితంగా ఉద్యమాలు సఫలీకృతం అయ్యాయని, ఒక్కరోజులో ఫలితం రాలేదని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో గాంధీ జైలు శిక్ష అనుభవించడం వంటి అనేక కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ, లక్ష్యాన్ని సిద్ధాంతాన్ని మరిచిపోకుండా పోరాటం సాగించారని, దాని వల్ల ఆశించిన ఫలితం లభించి మన దేశానికి స్వాతంత్రం వచ్చిందని, దీనిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, నిరంతరాయంగా లక్ష్యం కోసం శ్రమిస్తే ఫలితం లభిస్తుందని అదనపు కలెక్టర్ తెలిపారు. మన నిత్య జీవితంలో అనేక ఒత్తిడులు వస్తాయని,అటువంటి అవరోధాలను ఎదుర్కొంటూ మన లక్ష్యాల సాధనకు నిరంతరాయంగా శ్రమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీకలలకు తూట్లుపొడుస్తున్న నేటి పాలకులు

కోరుకంటి చందర్



గోదావరిఖని, అక్టోబర్ 2 (తెలంగాణనేత్రం):

గ్రామస్వరాజ్యం రావాలన్న గాంధీ మహాత్ముని కలలకు నేటి పాలకులు తూట్లు పొడుస్తున్నారని, గాంధీ అహింసా సిద్ధాంతాన్ని అనుసరించి కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారు అన్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గోదావరిఖని చౌరస్తాలో గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన "గాంధీ అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి గ్రామస్వరాజ్యం రావాలని కలగన్నారు. కానీ నేటి పాలనలో రైతులు యూరియా కోసం అల్లాడుతున్నారు. పాలకుల తీరుతో గాంధీ ఆత్మ గోశిస్తోంది" అన్నారు. అలాగే కేసీఆర్ అహింసా మార్గంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని, ఆయన నేతృత్వంలో తెలంగాణ బంగారు తెలంగాణ వైపు అడుగులు వేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు:బీఆర్ఎస్ నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు, మారుతి, అచ్చే వేణు, నూతి తిరుపతి, మెతుకు దేవరాజు, సట్టు శ్రీనివాస్, కోడి రామకృష్ణ, ఇరుగురాళ్ల శ్రావన్, ముద్దసాని సంధ్యా రెడ్డి, గుర్రం పద్మ, యాసర్ల తిమోతి తదితరులు పాల్గొన్నారు.

## అందరికి ఆదర్శం మహాత్ముని జీవితం

పోలీస్ కమీషనర్అంబర్ కిషోర్ఝా

గోదావరిఖని,అక్టోబర్02(తెలంగాణనేత్రం)



జాతిపిత మహాత్మా గాంధీ జయంతి జయంతి వేడుకలను గురువారం రామగుండం పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులు గాంధీ చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా సిపి మాట్లాడుతూ.... జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, ధర్మం, సహనం, అహింసా మార్గాలు ప్రతిఒక్కరూ అనుసరించాలని, గాంధీ గారు అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించామని, ప్రతిఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతుందన్నారు. దేశ పౌరులు,గాంధేయ మార్గంలో నడుచుకోవాలని, గాంధీ చూపిన బాటలో విధులు నిర్వర్తించి ప్రజలకు పోలీసు సేవలను అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, రాజేంద్ర ప్రసాద్ ఆర్ఐ దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, సిబ్బంది పాల్గొన్నారు.

# వృద్ధురాలికి సీఐ ఇంద్రసేన రెడ్డి భరోసా

బ్లూ కోట్స్ సిబ్బందితక్షణ స్పందన
ఆపదలో అండగా నిలిచిన
గోదావరిఖని పోలీసులు
హ్యూమానిటీ పోలీసింగ్‌కి ఆదర్శం
ప్రాణం కాపాడిన సమయస్ఫూర్తి
ఆటో డ్రైవర్‌కి అభినందనలు

గోదావరిఖని, అక్టోబర్ 2:(తెలంగాణనేత్రం):

వృద్ధురాలి ప్రాణాన్ని సమయానికి కాపాడుతూ, మానవతా విలువలను నిలబెట్టిన సంఘటన గోదావరిఖని 1టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. విఠల్ నగర్‌కు చెందిన ఓ వృద్ధురాలు తన పిల్లలు పట్టించుకోవడం లేదనే మనస్తాపంతో గోదావరి నదిలో దూకి ఆత్మహత్య చేసుకోవాలని నిశ్చయించుకుంది. ఆమె ఆటోలో నది వైపు బయలుదేరగా, డ్రైవర్‌కు "నేను చనిపోతా, నన్ను గోదావరి దగ్గరికి తీసుకెళ్ళు" అని తెలిపింది. అప్రమత్తమైన ఆటో డ్రైవర్, ఆమెను నేరుగా పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చాడు. రిసెప్షన్ సిబ్బంది ఆమెను ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి గారి వద్దకు తీసుకెళ్లగా, సీఐ గారు వృద్ధురాలికి భరోసా కల్పిస్తూ "నీకు మేమున్నాం, నీ పిల్లలు పట్టించుకోకపోయినా మేము నీకు అండగా




ఉంటాం. ప్రాణం తీయడం సమస్యకు పరిష్కారం కాదు" అని ఆప్యాయంగా సలహా ఇచ్చారు. తరువాత విఠల్ నగర్ ప్రాంత ప్రజా ప్రతినిధితో మాట్లాడి ఆమె కుటుంబ వివరాలు తెలుసుకొని, ఎస్ఐ అనూష, బ్లూ కోట్స్ సిబ్బందిని పంపించారు. వారు కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సంఘటనతో స్థానికులు పోలీసులు చూపిన మానవత్వాన్ని అభినందించారు.

## రానున్న రోజుల్లో ప్రత్యేక అకాడ అకాడమీ ఏర్పాటు ఎమ్మెల్యే హామీ

గోదావరిఖని,అక్టోబర్02(తెలంగాణనేత్రం):రామగుండం



నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గురువారంఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్‌లో జరిగిన శ్రీ హనుమాన్ అకాడ ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యక్రమాన్ని వీక్షించి, నిర్వాహకులను అభినందించారు. యువతలో సాంస్కృతిక, క్రీడా ప్రతిభను వెలికితీసే ఈ తరహా కార్యక్రమాలు ఎంతో ప్రోత్సాహకరమని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో అకాడ అకాడమీ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే హామీ



గోదావరిఖని,అక్టోబర్03(తెలంగాణనేత్రం):

రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ , వారి సతీమణి శ్రీమతి మనాలి రాజ్ ఠాకూర్ రామగుండం కోదండరామాలయంలో 50 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న గాలి గోపురం భూమి పూజ కార్యక్రమంలో ఘనంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంలో ఎమ్మెల్యే వచ్చే ఒక సంవత్సర కాలంలో ఆలయ గాలి గోపురం అద్భుతంగా తీర్చిదిద్దబడేలా అన్ని ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా భక్తుల సౌకర్యార్థం ఆలయం చుట్టూ 12 అడుగుల ఎత్తైన ప్రహరీ గోడ నిర్మాణాన్ని త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే ఆలయ అభివృద్ధి కోసం అవసరమైన అన్ని విధాల సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని, ఈ ఆలయం రామగుండం ప్రజల ఆధ్యాత్మిక కేంద్రంగా మరింత కీర్తి పొందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఏసీపీ రమేష్ , సింగరేణి 1 జీఎం లలిత్ కుమార్ , స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రతి గల్లీలో వెలుతురు



### 5 లక్షల టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో హైమాస్ లైట్స్

గోదావరిఖని, అక్టోబర్ 3 (తెలంగాణనేత్రం):

రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో 25, 38, 47వ డివిజన్లలో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్స్ ను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల భద్రత, సౌకర్యం దృష్ట్యా రాత్రి వేళల్లో రహదారులు వెలుగుతో నిండేలా నగరంలోని అన్ని ప్రధాన ప్రాంతాల్లో ఆధునిక లైటింగ్ సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ఇంధిరనగర్ చౌరస్తా, అడ్డగుంటపల్లె వంటి బిజీ ఏరియాల్లో లైటింగ్ వలన ట్రాఫిక్ సౌకర్యవంతంగా మారడమే కాక, ప్రజలకు సురక్షిత వాతావరణం లభిస్తుందని పేర్కొన్నారు. హామీ ప్రకారం, రామగుండం నగరంలోని ప్రతి డివిజన్‌లో అభివృద్ధి పనులు దశలవారీగా పూర్తి చేయబడతాయని ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో నగరపాలక మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పుష్పాల కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

గోదావరిఖని,అక్టోబర్03(తెలంగాణనేత్రం):



రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గురువారం పాలకుర్తి మండలం రామారావుపల్లె గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పుష్పాల రమేష్ పటేల్ నివాసానికి వెళ్లి, ఆయన నానమ్మ సుంకు పుష్పాల రాంబాయి అనారోగ్యం కారణంగా మృతిచెందిన దుఃఖవార్త తెలుసుకున్నారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం నిలిపి, వారి ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు.

## ప్రజలతో కలిసి ఆధ్యాత్మిక వాతావరణంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



గోదావరిఖని,అక్టోబర్03(తెలంగాణనేత్రం): రామగుండం కార్పొరేషన్ పరిధిలోని మల్యాలపల్లిలో ఘనంగా జరుగుతున్న దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో గురువారం రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం పొందారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలసి ప్రసాదాన్ని స్వీకరించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులు, భక్తులు, నాయకులు విశేషంగా పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

## లారీ డ్రైవర్ బీభత్సం: మూడు కార్లను ఢీ



కరీంనగర్,అక్టోబర్ 3 (తెలంగాణనేత్రం): కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలంలోని ఈదుల గట్టపల్లి సమీపంలో ఓ లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనం నడపడంతో మూడు కార్లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కార్లు ధ్వంసమైనప్పటికీ, ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ఘటనతో రహదారిపై గంటపాటు ట్రాఫిక్ స్తంభించింది. మానకొండూరు పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి, పరారీలో ఉన్న లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు. లారీ వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రమాదంలో టోల్ ప్లాజా ఉద్యోగి మృతి



నిర్మల్,అక్టోబర్ 3 (తెలంగాణనేత్రం): నిర్మల్ జిల్లా కేంద్రంలోని సెయింట్ థామస్ స్కూల్ సమీపంలో శుక్రవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కొప్పుల సాయన్న (35) అనే యువకుడు మృతి చెందాడు. సోన్ మండలం కడ్తాల్ గ్రామానికి చెందిన సాయన్న, బంగల్ పేట్ మహాలక్ష్మివాడలో నివసిస్తున్నాడు. గంజాల్ టోల్ ప్లాజాలో ఉద్యోగానికి వెళ్తుండగా, అతని బైక్ అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. స్థానికులు అతన్ని ఆసుపత్రికి తరలించగా, తలకు బలమైన గాయం కావడంతో చికిత్స పొందుతూ మరణించాడు.

## అతివలకు అండగా ఆదిలాబాద్ షిటీం బృందం



ఆదిలాబాద్,అక్టోబర్ 3 (తెలంగాణనేత్రం) ఆదిలాబాద్ షీటీం బృందం ఆపద సమయంలో మహిళలకు అండగా నిలుస్తుందని, దుర్గా నవరాత్రి ఉత్సవాలలోనూ ప్రత్యేక పాత్ర పోషించిందని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఇప్పటివరకు 24 పెట్టి కేసులు నమోదు చేయగా, పట్టణంలో 9 మందిపై, మావల పోలీస్ స్టేషన్ లో 9 రెడ్ హ్యాండ్ కేసులు నమోదయ్యాయని ఆయన పేర్కొన్నారు. మహిళలు, చిన్నారుల రక్షణ కోసం ఆదిలాబాద్ పోలీస్ వ్యవస్థ 24 గంటలూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తుందని హామీ ఇచ్చారు.

## ఒక్కరోజే రూ.16 కోట్ల మందు తాగేశారు..!

కరీంనగర్:అక్టోబర్ 3 (తెలంగాణనేత్రం): దసరా పండుగ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మద్యం ఏరులై పారింది. మొన్న ఒక్కరోజే సుమారు రూ.16 కోట్ల విలువైన మద్యం అమ్ముడైనట్లు తెలుస్తోంది. దసరాకు ముందు రోజు ఐఎంఎల్ డిపో నుంచి రూ.16 కోట్ల లిక్కర్ లిఫ్ట్ కాగా, సాయంత్రానికే చాలా వైన్ షాపుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిచ్చాయి. గత ఏడాదితో పోలిస్తే ఈసారి 14% అదనంగా అమ్మకాలు జరిగాయి

## చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై కఠిన చర్యలు,




మందమర్రి, అక్టోబర్ 2:(తెలంగాణనేత్రం) "చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డిహెచ్చరించారు. మందమర్రి పట్టణంలోని పాల చెట్టు ఏరియాలో గురువారం సాయంత్రం సుమారు 8:30 గంటల సమయంలో ఇద్దరు యువకులపై కొంతమంది యువకులు విచక్షణారహితంగా దాడి చేశారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, పచ్చిక రవితేజ మరియు బండ రాకేష్ అనే యువకులపై ఆటో యు-టర్న్ చేస్తున్న సమయంలో ఘర్షణలోకి దిగిన నిందితులు చేతులు, కర్రలు, రాళ్లతో దాడి చేసి రవితేజకు తలకు గాయాలయ్యాయి. బాధితుడు ఫిర్యాదు మేరకు, ఎస్ఐ రాజశేఖర్ నేతృత్వంలో దర్యాప్తు ప్రారంభమై, నిందితులపై కేసు నమోదు చేయబడింది. నిందితుల వివరాలు:జిల్లపల్లి ఆకాష్ ఏ బన్నీ, విద్యానగర్, మందమర్రి,కోట మహేష్, విద్యానగర్, మందమర్రి,రెండ్ల శ్రీకాంత్, విద్యానగర్, మందమర్రి,దానబోయిన నవీన్ కుమార్, విద్యానగర్, మందమర్రి,పులి సతీష్జిల్లపల్లి ఆకాష్ స్నేహితుడు (పేరు తెలియని వ్యక్తి)ప్రధాన నిందితుడు జిల్లపల్లి ఆకాష్, అతని స్నేహితుడు ప్రస్తుతానికి పరారీలో ఉన్నారు. మిగతా నిందితులు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి తెలిపారు: చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై కఠిన చర్యలు, నేర ప్రవృత్తిని అడ్డుకునే విధంగా చర్యలు చేపడతాం. అవసరమైతే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పీడీ యాక్ట్ కూడా నమోదు చేస్తాం.

## గాంధీజీ ఆదర్శాల పరిరక్షణకు ఎన్ టి పి సి కార్యాచరణ



గోదావరిఖని, అక్టోబర్ 3 (తెలంగాణనేత్రం): ఎన్ టి పి సి రామగుండం జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను యం జి స్టేడియంలో ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా ఉద్యోగులు, అధికారులు పెద్ద సంఖ్యలో గౌరవనీయ నాయకుడికి నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్ టి పి సి రామగుండం తెలంగాణ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత, గాంధీ విగ్రహానికి పూలమాల వేసి, శాంతి, అహింస మరియు నిస్వార్థ సేవ అనే గాంధీ విలువలకు కంపెనీ నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఆయన మన దైనందిన జీవితంలో మరియు ఉద్యోగంలో గాంధీ వారసత్వాన్ని ప్రతిబింబించడం ప్రాముఖ్యతను వివరించారు. తెలంగాణ మరియు రామగుండం యూనిట్ల నుండి సీనియర్ జనరల్ మేనేజర్లు, హెచ్ ఓ హెచ్ఆర్ , బిజోయ్ కుమార్ సిక్దార్, నియర్ యూనియన్ అసోసియేషన్ మరియు ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని, న్యాయమైన, దయగల సమాజాన్ని సృష్టించడంలో గాంధీజీ ఆదర్శాల ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. కార్యక్రమం అంతటా గంభీరమైన, స్ఫూర్తిదాయక వాతావరణం ఏర్పడింది. ఈ వేడుక మహాత్మా గాంధీ కాలాతీత సూత్రాలను, నేటి ప్రపంచంలో వాటి శాశ్వత ఔచిత్యాన్ని గుర్తు చేసింది.

# నైనీ బొగ్గు కు మొదటి వినియోగదారుగా తమిళనాడు

**ఒడిశా నైనీ నుంచి తమిళనాడు జెన్ కో కు 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా**

**సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ తో తమిళనాడు జెన్ కో ఎండీ ఎం.గోవిందరావు చర్చలు**

**10 రోజుల్లో పూర్తి కానున్న ఇంధన సరఫరా ఒప్పందం**



సింగరేణి భవన్,అక్టోబర్,3(తెలంగాణనేత్రం): సింగరేణి సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒడిశా లోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి తమిళనాడు పవర్ జనరేషన్ కార్పోరేషన్కు బొగ్గును సరఫరా చేసేందుకు సర్వం సిద్ధమైంది. ఈ బ్లాక్ నుంచి ఏటా 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరాకు తమిళనాడు జెన్ కో తో సింగరేణి సంస్థ మరో 10 రోజుల్లో ఇంధన సరఫరా ఒప్పందం చేసుకోనుంది. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో తమిళనాడు పవర్ జనరేషన్ కార్పోరేషన్ ఎండీ శ్రీ ఎం.గోవిందరావు%ా%. సింగరేణి సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ ను కలిసి చర్చలు జరిపారు. తమిళనాడులోని తుత్తుకూడి జిల్లా ఉడంగిడిలో ఉన్న 1200 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ కోసం ప్రతీ ఏడాది 2.88 మిలియన్ టన్నుల జీ-11 బొగ్గు అవసరముందని తమిళనాడు జెన్ కో ఎండీ శ్రీ ఎం.గోవిందరావు పేర్కొన్నారు. సింగరేణి నుంచి ఈ బొగ్గును సరఫరా చేయాల్సిందిగా కోరారు. దీనిపై సింగరేణి సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ స్పందిస్తూ... ఒడిశా లోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి ఉత్పత్తి ప్రారంభమైన నేపథ్యంలో రైలు, జల మార్గంలో సరఫరా చేసేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు బొగ్గు సరఫరాకు ఏర్పాట్లు చేయాల్సిందిగా నైనీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే సమయంలో తమిళనాడు జెన్ కో తో మరో 10 రోజుల్లో ఇంధన సరఫరా ఒప్పందం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాల్సిందిగా బొగ్గు రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. సింగరేణితో తమిళనాడు జెన్ కోకు ఉన్న దీర్ఘ కాలిక బంధాన్ని మరింత బలపరిచేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని ఈ సందర్భంగా సీఎండీ శ్రీ ఎన్.బలరామ్, తమిళనాడు జెన్ కో ఎండీ ఎం.గోవిందరావు పేర్కొన్నారు. ఇప్పటికే సింగరేణి ద్వారా తమిళనాడు లోని నార్త్ చెన్నై విద్యుత్ ప్లాంట్కు ప్రతీ ఏడాది 1.75 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా జరుగుతోంది. తాజాగా ఒడిశాలోని నైనీ ప్రాజెక్టు నుంచి ఏడాదికి 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరాకు అంగీకారం కుదిరింది. ఈ నేపథ్యంలో నైనీ బొగ్గు కు మొదటి వినియోగదారుగా తమిళనాడు నిలవనుండటం విశేషం. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూవ్మెంట్) బి.వెంకన్న, జీఎం(కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎన్ టి పి సి లో ఘనంగా దసరా వేడుకలు

గోదావరిఖని, అక్టోబర్ 3 (తెలంగాణనేత్రం):



ఎన్ టి పి సి రామగుండం టౌన్‌షిప్‌లోని లలిత కళా ప్రస్థానంలో సాంస్కృతిక సంప్రదాయం, ఐక్యత మరియు భక్తి స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ దసరా వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చందన్ కుమార్ సమంత హాజరయ్యారు. గౌరవ అతిథిగా దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు శ్రీమతి రాఖీ సమంత పాల్గొన్నారు. వేడుకల ప్రారంభానికి దీపం వెలిగించడం ద్వారా ఆచార సంప్రదాయం ప్రారంభమైంది. చందన్ కుమార్ సమంత, ప్రసంగంలో "రామాయణం మనకు శక్తివంతమైన సందేశం ఇస్తుంది %-% చెడు ఎల్లప్పుడూ సత్యం ముందు ఓడిపోతుంది" అని చెప్పారు. ఆ తర్వాత ప్రేక్షకులు రామకథ (యక్షగానం) ప్రదర్శనను మంత్రముగ్ధంగా వీక్షించారు. ముఖ్యాంశంగా, రావణుడి దహనం, చెడుపై సత్యం విజయం సాధించే సంకేతంగా నిలిచింది. తెలంగాణ మరియు రామగుండం జోన్‌ల అన్ని జియం లు, యూనియన్ సభ్యులు,ఎన్ ఈ ఏ ఆర్ ఎస్ , ఎన్ టి పి సి అధికారులు మరియు పట్టణ నివాసితులు ఉత్సాహంగా పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేశారు.

## రికార్డ్ స్థాయిలో మద్యం అమ్మకాలు




దసరా పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు జరిగాయి. సెప్టెంబర్ 30, అక్టోబర్ ఒకటవ తేదీల్లో మందు బాబులు భారీగా మద్యం కొనుగోలు చేశారు. ఈ రెండు రోజుల్లో దాదాపు రూ.419 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. సెప్టెంబర్ 30న రూ.333 కోట్ల మద్యాన్ని మందుబాబులు కొనుగోలు చేశారని ఎక్సైజ్ శాఖ ప్రకటించింది. అక్టోబర్ ఒకటో తేదీన రూ.86 కోట్ల మద్యం సేల్స్ జరిగినట్లు అధికారులు వెల్లడించారు. సాధారణ రోజులతో పోలిస్తే సెప్టెంబర్ 26 నుంచి మద్యం అమ్మకాలు రెట్టింపయ్యాయి. అయితే అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా మద్యం అమ్మకాలతోపాటు మాంసం దుకాణాలు కూడా బంద్ అయ్యాయి. దీని ఎఫెక్ట్ దసరా పండుగపై పడింది. అక్టోబర్ 2న గాంధీ జయంతితోపాటు దసరా పండుగ కూడా వచ్చింది. ఆ రోజు మద్యం షాపులు బంద్ నేపథ్యంలో ఒకరోజు ముందుగానే అంటే అక్టోబర్ 1వ తేదీనే వైన్ షాపుల వద్ద రద్దీ పెరిగింది. వైన్ షాపులు, లిక్కర్ మార్ట్ ముందు మందుబాబులు క్యూ కట్టిన పరిస్థితి. ఈ క్రమంలో దసరా, అక్టోబర్ 2 ఒకేరోజు వచ్చినప్పటికీ అంతకు ముందు రోజు భారీగా మద్యం విక్రయాలు జరిగాయిని ఎక్సైజ్ శాఖ వెల్లడించింది..

Printed published and THUDI NAGARAJU printed at YESHASHWIN printers,D.NO.2-5-1/1 GHANDHI NAGAR, GODAVARIKHANI, peddapalli district,,,505209, TELANGANA, published at D.NO.,7-3-34, janagam, Village , govt HOSPITAL LINE, GODAVARIKHANI TOWN,Ramagundam, mandal , peddapalli district T.S.505209,Editor :THUDI NAGARAJU,TELTEL 2023/88263, email :Nagaraju.thudi@gmail.com,cell8985557050